19వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 06 సెప్టెంబర్ 2025



# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- దెబ్బతిన్న రోడ్లు, వంతెనలకు మరమ్మతులు చేపట్టాలి
- మంత్రి అడ్లూరికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 5 :** భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, దెబ్బతిన్న రోడ్లు, వంతెనలకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ శు క్రవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు లేఖ రాశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జగిత్యాల నియోజకవర్గంలోని పలు మండలాల్లో చాలా చోట్ల వరద నీరు పొలాల్లోకి చేరి ఇసుక మెట్టలు వేయడంతో పంటలు దెబ్బతిన్నాయని, అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేయించి నివేదికను ప్రభుత్వానికి పంపించి నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భారీ వర్షాల కారణంగా రాయికల్ మండలంలోని చాలా గ్రామాల్లో రోడ్లు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయని, వంతెనలు దెబ్బతిన్నాయని దీంతో గ్రామస్తులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యుద్ధప్రతిపాదికన దెబ్బతిన్న రోడ్లు, వంతెనలకు మరమ్మత్తులు చేపట్టాలని, అవసరమైన చోట శాశ్వత ప్రతిపాదికన నిర్మాణాలు చేపట్టాలని లేఖలో పేర్కొన్నారు.

### గణేష్ నిమజ్జనోత్సవానికి

# భద్రతా ఏర్పాట్లు పూర్తి



- గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో 600 సి.సి కెమెరాలతో నిఘా.
- జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 5 :** గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతపరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీస్ అధికారులు మరియు సి బ్బందిచే పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, గణేష్ శోభా యాత్ర వెళ్ళే మార్గాల్లో 600 సి.సి కెమె రాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిం దని జగిత్యాల -2లో



- జగిత్యాలలో కోలాహలంగా గణేష్ నిమజ్జనం
- ఎస్పీ పర్యవేక్షణలో పటిష్ట పోలీసు బందోబస్తు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 5:** జగిత్యాలలో గణపతుల నిముజ్జనం భక్తుల ఆటపాటలు, వివిధ వేషాధారణలతో జై బోలో గణేష్ మహరాజ్ కి జై అనే నినాదాలతో కోలాహలంగా జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన పిదప ఉత్తర పూజ గావించిన అనంతరం ఆనందోత్సాహాల మధ్య అందంగా అలంకరించిన వాహనాల్లో గణపతులను పెట్టి నిర్వాహకులు నిమజ్జనం చేశారు. జగిత్యాల గణనాధులను చింతకుంట చెరువులో నిమజ్జనం చేయగా మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది క్రేన్లను ఏర్పాటు చేయడమే కాకుండా భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయగా నిమజ్జనం ప్రశాంతంగా చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో జగిత్యాల పట్టణ, జగిత్యాల రూరల్, ధర్మపురి, మాల్యాల సిఐలు కరుణాకర్, సుధాకర్, రాం నర్సింహారెడ్డి, నీలం రవి లు, ఆర్ఎస్ఐ, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, జిల్లా గార్డులు, పోలీసులు టవర్ సర్కిల్, కొత్త బస్టాండ్ చౌరాస్తా, ఆర్డీఓ చౌరస్తా, చింత కుంట చెరువు, తీన్ ఖని చౌరస్తా, 2లో

# గంగమ్మ ఒడికి చేరిన గణనాధులు





### యుద్ధ ప్రాతిపదికన కేంద్రం నుంచి

# యూరియా తెప్పించాలి



- యూరియా విషయంలో బిజెపి, కాంగ్రెస్‌లు నాటకాలు ఆడుతున్నాయి

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 5 :** యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని, యుద్ధ ప్రాతిపదికన కేంద్రం నుండి తెప్పించాలని, రైతుల కష్టాలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్ స్పందించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు సకాలంలో ఎరువులు -2లో

# గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తరువాయి..... ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల పట్టణంలో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాలు అయిన టవర్ సర్కిల్, లద్దా కాజా, తీన్ ఖని, నిమర్జనం జరిగే చింత కుంట చెరువు ప్రాంతాలను ఎస్పీ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణేష్ నిమజ్జనోత్సవం ప్రశా తంగా జరుగుతున్నాయన్నారు. వినాయ క నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్ర తా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిమజ్జన ప్రాంతాల్లో భారీ క్రేన్ లను ఏర్పాటు చేశామన్నారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సజావుగా సాగేందుకు జిల్లా పరిధిలో 24 గంటలు పని చేస్తూ భద్రత పరంగా పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. విజిబుల్ పోలిసింగ్ తో పాటు సీసీటీవీల పై దృష్టి సారించామని,ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. పోలీసు వారి సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్థానిక గజ ఈతగాళ్లు ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాం తరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. డిఎస్పీ,రఘు చందర్, ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్, కరుణాకర్ , రామ్ నర్సింహారెడ్డి, రవి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన కేంద్రం నుంచి యూరియా తెప్పించాలి

మొదటి పేజీ తరవాయి.... అందించామని, బీజేపీ, కాంగ్రెస్ యూరియా విషయంలో డ్రామాలు ఆడుతున్నాయని పేర్కొన్నారు. రైతులను అదోగతి పాలు చేస్తున్నారని, యూరియా లేకపోవడం వల్ల పొలాలు ఎర్రబడుతున్నాయని, దిగుబడి తగ్గడం, చీడపీడల వల్ల నష్టపోతామని రైతుల గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత లేదని, కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని సీఎం చెప్పడం విడ్డూరంగా ఉందని, నిజాలు తెలుసు కోవడానికి రావాలని ఇటీవల మహబూబాబాద్లో మహిళలు యూరియా విషయంలో ఇబ్బందులు చూశామ న్నారు. యూరియా కోసం రిలక్షల 32 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తే 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించడం, ఇంకా 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాల్సిన నిమ్మకు నివేతినట్టు ఉందని, సీఎం, మంత్రులు అదే విధంగా ఉన్నారని విమర్శించారు. రేవంత్ సర్కార్ గత కాంగ్రెస్ సర్కారు రోజులు తీసుకొచ్చారని, యూరియా పోలీస్ పహారాలో సరఫరా, చెప్పులు లైన్ లో ఉంచడం, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్కు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. మంత్రి అడ్లూరి ఏంచేస్తున్నారని, తాము ఉన్నప్పుడు ఎలా ఉందని, వచ్చే సీజన్ లో ఒక్క కిలో కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20నెలలు అయిందని, కామారెడ్డి పర్యటన లో కూడా సీఎం ఇటీవల కేసీఆర్ ని తిట్టడమే పనిగా ఉందని, పని చేసి చూపించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండని, స్వంత డబ్బా కొట్టుకోవడం బంద్ చేయాలని, కాళేశ్వరం విషయంలో ఘోష్ కమిషన్, సీబీఐకు ఇవ్వడం మంత్రులు కూడా సంతోషంగా లేరన్నారు. జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ సీఎం ఒట్లకు ముందు ఒక తీరుగా, తర్వాత ఒక తీరుగా మాట్లాడుతున్నారన్నారు. కాగా ఇటీవల జరిగిన జాగృతి అధ్యక్షురాలు కవిత విషయంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు కవితని అడబిడ్డగా గౌరవిస్తామని, కాళేశ్వరం విషయంలో హరీష్ రావుపై ఆరోపణ విషయంలో కొప్పుల ఈశ్వర్ ఖండించారు. ఎమ్మెల్సీ కవిత కొన్ని రోజులుగా కేటీఆర్ పై, ఇప్పుడు హరీష్ రావుపై చేసిన ఆరోపణలను జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తప్పుబట్టారు. కేసీఆర్ అంటేనే బీఆర్ఎస్ అని, కేసీఆర్ ని కాదనుకొని వెళ్లిన వారి పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, సమీండ్ల వాణి శ్రీనివాస్, అవారి శివాకేసరి బాబు, అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, జగిత్యాల రూరల్, అర్బన్ అధ్యక్షులు అయిల్నేని ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, నీలి ప్రభాస్, కోటగిరి మోహన్, దావ సురేష్, జవ్వాజి ఆది రెడ్డి, హరీష్ కల్లూరి, చందా సాయి పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో గణేష్ నిమజ్జనం కోసం పటిష్టమైన భద్రత ఏర్పాట్లు



చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 5: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు. గణేష్ శోభాయాత్ర మరియు నిమజ్జనం కోసం దాదాపు 867 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, %చీజజ% క్యాడెట్లు మరియు వాలంటీర్లను విధుల్లో నియమించినట్లు ఆయన చెప్పారు.ఈ బందోబస్తులో ఇద్దరు అడిషనల్ డీసీపీలు, ఐదుగురు ఏసీపీలు, 20 మంది ఇన్స్పెక్టర్లు, 40 మంది ఎస్ఐలు, 350 మంది కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, 100 మంది హోంగార్డులు, 150 మంది %చీజజ% క్యాడెట్లు మరియు 200 మంది వాలంటీర్లు పాల్గొంటున్నారు. పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అన్ని కన్వెన్షన్ హాలులో పోలీసు అధికారులకు నిర్వహించిన బ్రీఫింగ్‌లో పలు సూచనలు చేశారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. నగరంలోని సున్నితమైన ప్రాంతాల్లో పటిష్ట భద్రతతో పాటు, రూఫ్‌టాప్ సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేశారు.నిఘా కోసం ఇప్పటికే మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన 750 కెమెరాలతో పాటు, పోలీస్ శాఖ అదనంగా 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ఈ కెమెరాల దృశ్యాలను నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తున్నారు.అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి, నిమజ్జన ప్రాంతాల్లో అగ్నిమాపక శాఖ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్స్, లైఫ్ బోట్స్ మరియు మొబైల్ బైక్‌లతో సిద్ధంగా ఉంది. వైద్య అధికారులు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది కూడా మార్గమధ్యంలో అందుబాటులో ఉంటారని సీపీ తెలిపారు.అన్ని శాఖల అధికారులు (విద్యుత్, వైద్య, అగ్నిమాపక, మున్సిపల్) సమన్వయంతో పనిచేయాలని సీపీ సూచించారు. అదనపు క్రేన్ డ్రైవర్లు, శాంతి సంక్షేమ కమిటీ సభ్యులను కూడా అవసరమైన చోట అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగియడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆకాంక్షించారు.

# బియ్యం నిత్యాసర సరుకులు పంపిణీ

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 5. సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో బియ్యం మరియు నిత్యవసర సరుకులు శుక్రవారం అందజేశారు.కమాన్ పూర్ మండలంలోని సిద్ధిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని నివసిస్తున్న బూర్ల వెంకటి 90సం.రాలు అనారోగ్యంతో మరణించినగా ఇతని కుటుంబానికి సుందరం ఫౌండేషన్ తరపున 25కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు.

## అధ్యాపకులకు ఉత్తమ అధ్యాపక అవార్డులు





చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 5 : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కెఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర సహాయచార్యులుగా విధులు నిర్వర్తిస్తున్న వల్లపల్లి రాజు, మహిళ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్రి సహాయ ఆచార్యులుగా విధులు నిర్వర్తిస్తున్న డా. నీలి వాసవిలు ఉత్తమ అధ్యాపక అవార్డులకు ఎంపికయ్యారు. శుక్రవారం హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ సెక్రటరీ యోగితరణ, కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, శాతావాహన యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ ఉమాశంకర్, కాకతీయ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

## ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరం



చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 5 : ఈ కాలంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిజిఎం గంగుల సతీష్ కుమార్ అన్నారు. ఆయన గుండారం వచ్చిన సందర్భంగా ఆయనను ఎస్ ఓ ఎస్ఓ జబ్బార్ ఖాన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. నేటి యుగంలో ప్రతి ఒక్కరూ జీవిత బీమా చేసుకొని కుటుంబానికి ధీమా ఉండేలా చూడాలని అన్నారు. కుటుంబ పెద్దలకు భీమా ఉన్న సమయంలో ఏదైనా ప్రమాదం సంబంధించినచో ఆ కుటుంబానికి భీమా కంపెనీ ధీమాగా చేయూతనిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ యొక్క బాధ్యతగా జీవిత బీమా చేసుకోవాలని అన్నారు. ఎన్నో రోడ్డు ప్రమాదాలు మరియు అనుకొని సంఘటన మూలంగా జరగరాని జరిగితే వారి కుటుంబానికి తోడునీడగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మల్లెత్తుల శ్రీనివాస్ యాదవ్ డీవో కొట్టే భూమయ్య ఉన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

మొదటి పేజీ తరువాయి...పాత బస్టాండ్, అన్నపూర్ణ చౌరస్తా తదితర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు చేపట్టగా గణపతుల శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగుతుంది. విశ్వహిందూ పరిషత్ నాయకులు టవర్ సర్కిల్ వద్ద శోభాయాత్ర వినాయకులకు కొబ్బరికాయలు కొట్టి నిర్వాహకులకు మెమోంటోలు అందించారు. దేవిశ్రీ గార్డెన్, బట్టివాడ, పోచమ్మవాడ, కృష్ణా నగర్, బై పాస్ రోడ్డు, విద్యానగర్ మైసమ్మగడ్డ, వాణి నగర్, మోచి బజార్, జమ్మి గద్దె, మార్కండేయ గుడి, టవర్ సర్కిల్, పురాణిపేట, భాగ్యనగర్, గోవిందుపల్లె, బీరయ్య గుడి, కొత్తవాడ తదితర ప్రాంతాల్లోని గణపతులను అందంగా అలంకరించిన వాహనాల్లో వినాయకులను కూర్చోబెట్టి జై గణేశా అంటూ పట్టణంలో శోభాయాత్ర నిర్వహించి చింతకుంట చెరువులో నిమజ్జనం చేశారు. గంగమ్మ ఒడికి చేరిన గణపతులను చివరిసారిగా కొలుస్తూ అందరిని చల్లంగా చూడాలని మళ్ళీచ్చే ఏడాదికి అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటానని వినాయక సెలవికా అంటూ భక్తులు వేడుకుంటూ సాగనంపారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది

**-మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు**




**ఛురకలు విలేకరి, రాయికల్, సెప్టెంబర్ 5 :** దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని ఆ భవిష్యత్తు ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10 మంది ఉపాధ్యాయులను సాలువా మెమొంటో తో ఘనంగా సన్మానించారు. భారతరత్న అవార్డు గ్రహీత,మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దేది గురువులేనని అలాంటి ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే పాఠాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తాయన్నారు. తల్లిదండ్రుల కన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతోనే విద్యార్థులు భవిష్యత్తులో సరైన మార్గాన్ని ఎంచుకుంటారన్నారు. ఉపాధ్యాయులు గ్రామంలోని బాలబాలికలకు విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,డిసి బత్తిని భూమయ్య, కోశాధికారి బెక్కెం తిరుపతి,లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,ఆడెపు రాంప్రసాద్,ఎర్ర సుమన్,జిల్లాల సూర్యం రెడ్డి,సాంబారు శ్రీనివాస్,ఉపాధ్యాయులు కుంభాల శ్రీనివాస్,రాపర్తి నర్సయ్య,కడకుంట్ల అభయ్ రాజ్,బెజ్జంకి హరికృష్ణ,ఆడెపు సుజాత,మచ్చ చంద్రకళ,ధ్యావన పెల్లి సురేందర్,పుర్రె రమేష్ పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీఐ, మున్సిపల్ కమిషనర్



**ఛురకలు ప్రతినిధి,మెట్‌పల్లి సెప్టెంబర్ 05 :** మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ వట్టి వాగులో పూడిక తీయటాన్ని మరియు శనివారం రోజు గణేష్ నిమజ్జనం సందర్భంగా దానికి సంబంధించిన ఏర్పాట్లను సీఐ శ్రీ అనిల్ ఎస్సై కిరణ్ కుమార్ తో పరిశీలించినారు కమిషనర్ మాట్లాడుతూ మట్టి వాగులో 20 ఫీట్ల లోతు మట్టిని తీయడం జరిగిందని వట్టి వాగు చుట్టూ మరియు గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరిగే ప్రదేశాలలో 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మరియు లైటింగ్ పెట్టడం జరుగుతుందని గణేష్ నిమజ్జనం శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో సిఐ అనిల్ ఎస్సై కిరణ్ కుమార్ డిఈ నాగేశ్వరరావు ఏఈ దీపక్ విద్యుత్ శాఖ డి ఈ మధుసూదన్ ఎడి జక్కుల అమరేందర్ ముజీబ్ రాజశేఖర్ అనిల్ నిజాం సృజన్ మనోజ్ కాంట్రాక్టర్ మహేందర్ పాల్గొన్నారు.

## గణపతి మండపాల్లో రాష్ట్ర మంత్రి అడ్లూరి పూజలు



**ఛురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 5 :** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండల కేంద్రం తోపాటు పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపాలను శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మంత్రిని శాలువాలతో సన్మా నించి,గణపతి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు టి, శైలందర్ రెడ్డి,ఏఎంసి చైర్పర్సన్ గుండాటి గోపిక,మురళి,శ్రీకాంత్ రావు,ఉదయ్, వెంకటేష్,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**ఛురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 5 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట లో కేంద్ర ప్రభుత్వం జిఎస్టి తగ్గించి నందుకు బిజెపి మండల అధ్య క్షులు గోపతి జనార్ధన్ ఆధ్వర్యం లో పార్టీ శ్రేణులు ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల ప్రధాన కార్య దర్శి దుబ్బాక సాగర్, మండల ఉపాధ్యక్షులు దొంపేట కిరణ్, మండల కార్యదర్శి ఎడ్ల తిరు పతి, మండల కోశాధికారి పత్తిపాక సత్తయ్య,శక్తి కేంద్రం అధ్యక్షులు కరిడే చక్రపాణి, మండల కార్యవర్గ సభ్యులు రామగిరి రాజు, సీనియర్ నాయకులు బియాల రాజన్న, బుద్దె రమేష్, బుద్దె చంద్రమౌళి, బుద్దె మల్లేష్, అంకతి పవన్, కరిడె సాయి, గొల్ల వంశీ, యాగండ్ల మధుకర్, కూస మధుకర్, కూస మధు, బుద్దే అఖిల్, పోరండ్ల రాజు, బియ్యాల వేణుగోపాల్, కూనారపు హరీష్, బండారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమ్ హైట్స్‌లో గణనాథునికి వీడ్కోలు



**-అత్యంత ఘనంగా నిమజ్జన వేడుకలు**
**-నవరాత్రులలో విశేష పూజలు అందుకున్నా లడ్డు ప్రసాదానికి 65116/-**

**ఛురకలు విలేఖరి,జగిత్యాల సెప్టెంబర్ 05 :** జగిత్యాల పట్టణంలోని ప్రైమ్ హైట్స్ అపార్ట్మెంట్ మండపంలో ప్రతిష్టించిన ఆదిదేవుడు గణనాథుని నవరాత్రులలో చివరి రోజు శుక్రవారం విశేష పూజలు పూజారి జగన్ ఆచారి చే నిర్వహించి ఉద్వాసానా చేసి ఉత్తర పూజ మంత్రోచ్చనలతో వినాయకునికి భక్తి శ్రద్ధ లతో ఘనంగా పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు వీడ్కోలు పలికారు. ప్రైమ్ హైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రులలో విఘ్నేశ్వరనికి రోజుకొక విశేష పూజలు కుంకుమ పూజ,సరస్వతి పూజ, శాఖంబారి అలంకరణ, గణపతి హెూమం, కళా బృందం చే భక్తి పరవశం తో భజన కార్యక్రమాలు, నిత్యం అన్నదానం, అల్పా రం కార్యక్రమాలతో అత్యంత వైబంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష పూజలు అందుకున్న లడ్డుప్రసాదాన్ని వేలంలో 104 ప్లాట్ కుటుంబ సభ్యులు 65116/- లకు పొందారు. అనంతరం లడ్డు ప్రసాద విజేతను ప్రైమ్ హైట్స్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి లడ్డు ప్రసాదాన్ని వేద మంథ్రాలతో అందించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత రాజాగంగ రాజాం - లత, అధ్యక్షులు రాజేశ్వర్ రావు - అరుణ, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్- వజ్రా, కోశాధికారి భూపాల్ రావు- అనూష, ఉపాధ్యక్షులు శ్రీధర్- జ్యోతి, రవీందర్ రావు- శైలజ, సహాయక కార్యదర్శి శంకర్ - సుజాత,కమిటీ సభ్యులు బి నరేష్ - ఉమా, సదానందం -అర్చన, వరుణ్ కుమార్ -షాలిని, సతీష్ - గీత, సతీష్ రావు -సృజన, రాజా గౌడ్- రజిత, రామాంజనేయులు - పద్మావతి, డాక్టర్ అభిషేక్ రావు - హైమ, గంగాధర్ - నాగలక్ష్మి, రాధా కృష్ణ -రమ, తిరుపతి- సమత, కోటేశ్వర్ రావు - రాధిక, శ్రీధర్ రెడ్డి- లహరి,పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు సన్మానం



**ఛురకలు విలేకరి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 5 :** మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 405 మంది ఆర్యవైశ్య ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి, పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు ఉపాధ్యాయులను సన్మానించి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎల్మీ రవి కోశాధికారి, దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్,జిల్లా నాయకులు చాడ చందు,గంప శ్రీనివాస్,కల్కం శంకర్,చిటిమిల్లి శ్రీనివాస్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ



**ఛురకలు విలేకరి,ధర్మపురి,సెప్టెంబర్ 5 :** ధర్మపురి మండలం నక్కలపేట గ్రామానికి చెందిన గూడూరి శంకరయ్య, బాదినేని అమృతవ్వ లు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,పట్టణ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్,నల్ల శేఖర్,నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# జాబితాపూర్‌లో ఘనంగా గణనాథుని నిమర్జనం వేడుకలు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపిటిసి స్వప్న శ్రీనివాస్**





**చురకలు విలేకరి,జగిత్యాల , సెప్టెంబర్ 5 :** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో నక్క బాయ్స్,(శ్రీరామసేన) సారధ్యంలో గణపతి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణేష్ ని భక్తుల కోలాటాల మధ్య తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు.గల్లీ బాయ్స ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల్లో బాగంగా ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు అందుకున్న లడ్డుకు శుక్ర వారం లక్కీ డ్రా నిర్వహించారు.లడ్డు లక్కీ డ్రా ద్వారా బొమ్మకంటి రిషిత భార్గవ్ దక్కించుకున్నాడు.ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీనివాస్ భార్గవ్‌కు లడ్డును అందించి సన్మానించి అభినందించారు. అనంతరం స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ గణపతిని తొమ్మిది రోజుల పాటు పూజించి వారి ఆశీస్సులతో ద్వితీయ సంవత్సరం కూడా గణపయ్యను పూజించుకునే అవకాశం రావాలని సుఖశాంతులతో ప్రజలందరి దీవించాలని ఆకాంక్షించారు.

### స్మశానమా నీ దారికి ఇన్ని దుస్థితులా...

## టి.ఆర్.నగర్‌లో చూడతరమా

**-మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసిన పట్టించుకోని వైనం**





**చురకలు విలేఖరి జగిత్యాల,రూరల్ :సెప్టెంబర్ 5 :** జగిత్యాల పట్టణం తారకరామ్ నగర్ 48 వార్డు స్మశాన వాటికకు పోయే దారిలో దారుణమైన పరిస్థితి నెలకొని ఉంది. రోడ్డు వేయకపోయినా పర్లేదు కానీ కనీసం మరమత్తులైన చేయాలని వార్డ్ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏండ్లు గడిచిన పరిస్థితులు మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు ఫోన్ చేస్తే పట్టించుకోవడం లేదని అంటున్నారు. వార్డ్ ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం మరమ్మత్తులైన చేయాలని ప్రజల నుండి డిమాండ్స్ వ్యక్తం అవుతున్నాయి. వార్డ్ లో కనీసం ఆంబులెన్స్ కూడ రాని పరిస్థితి నెలకొని ఉందని బ్రతికున్నప్పుడు లేని సంతోషం చనిపోయేటప్పుడన్న సంతోషంగా తీసుకెళ్తారన్న బాధ కల్గుతుందని వాసుల నుండి తీవ్ర విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని వాపోతున్నారు. మురికి కుంటలో నీరు ఆగి రోగాలతో బారే పరిస్థితులు నెలకొని ఉన్నాయని కాలనీ వాసులు ఆర్రెడీ అనుభవిస్తున్నారని అంటున్నారు. రోడ్లు పరిస్థితి చూసి ఏ వాహన దారుడు కూడ రావడానికి ఇష్టపడడం లేదని తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని కాలనీ వాసులు అధికారులపై మండిపడుతున్నారు.



# నిమజ్జనోత్సవాలను పర్యవేక్షించిన కలెక్టర్ పమేలా సత్పతి





**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 5 :** గణేష్ నిమజ్జన ఉత్సవాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయితో కలిసి పర్యవేక్షించారు.శుక్రవారం రాత్రి నిమజ్జన ప్రాంతాలైన కొత్తపల్లి, మానకొండూరు చెరువులను, చింత కుంట కెనాల్‌ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.కొత్తపల్లి, మానకొండూర్ చెరువుల వద్ద,చింతకుంట కెనాల్ వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పర్యవేక్షించి క్రేన్ సహాయంతో కొన్ని విగ్రహాలను స్వయంగా నిమజ్జనం చేశారు.రెవిన్యూ, పోలీస్, మునిసిపల్ తదితర అధికారులు సమన్వయంతో నిమజ్జన ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలని,ముఖ్యంగా అర్ధరాత్రి తర్వాత అధికారుల సహకారం ఎక్కువగా అవసరం అవుతుందని అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది,ఫైర్ రెస్క్యూ టీములు,గజ ఈతగాళ్లు నిమజ్జనం ముగిసే వరకు షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.అన్ని విగ్రహాలు నిమజ్జనం పూర్తయ్యేంతవరకు విధులు కేటాయించిన సిబ్బంది,అధికారులు అప్రమత్తంగాఉండాలని అన్నారు.

**నిమజ్జనోత్సవ పూజలో పాల్గొన్న కలెక్టర్**

టవర్ సర్కిల్ వద్ద గణేష్ నిమజ్జన ఉత్సవాల పూజా కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, సిపి గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయితో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, సెప్టెంబర్ 5 :** ఉపాధ్యాయ దినోత్సవ పురస్కరించుకొని శుక్రవారం మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు పట్టణ అధ్యక్షులు బెట్టి లింగం ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బెట్టి లింగం మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతిలో నిర్మింతమవుతుందని, నిత్యం విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యమ రాజయ్య, నాయిని సురేష్, ముఖిమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో మాజీ మంత్రి కొప్పుల పూజలు



**చురకలు విలేకరి,ధర్మపురి, సెప్టెంబర్ 5 :** ధర్మపురి పట్టణంలో ఏర్పాటు పలు వినాయక మండపాల్లో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చింతామణి చెరువు కట్ట పెయిన్ ఏర్పాటు చేసిన రామ బ్లూస్,లాగన్స్, వెంగ్స్, తదితర యూత్ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయకల వద్ద కొబ్బరి కాయ కొట్టి పూజలు చేశారు. నిర్వాహకులు శాలువా కప్పి సన్మానించారు. మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేశ్,నాయకులు సంగి శేఖర్,ఇందరపు రామన్న, చిలువేరి శ్యామ్,అయ్యోరి వేణు గోపాల్,చిర్నేని నర్సయ్య, జెట్టి రాజన్న, కుమ్మరి లక్ష్మణ్, బండారు రంజిత్,కాసెట్టి విజయ్,బాకీ శేఖర్ తదితరులున్నారు.

## ప్రధాని మోడి చిత్ర పటానికి పాలాభిషేకం



**చురకలు విలేకరి,ధర్మపురి, సెప్టెంబర్ 5 :** నిత్యవసర వస్తువుల పై జిఎస్టి తగ్గించిన సందర్భంగాదేశ ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ధర్మపురి మండల బిజిపి శాఖ పట్టణ ల ఆధ్వర్యంలో వేరు వేరుగా సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని కమలాపూర్ గ్రామంలో మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో పట్టణంలో పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ లు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి బెజ్జరపు లవన్,మండల ఉపాధ్యక్షులు ఓగేటి అంజన్న, ప్రధాన కార్యదర్శులు కామెర ప్రభాకర్ జెల్ల వినోద్ కార్యదర్శి రంగు శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిర్మదాసు సత్యనారాయణ, కోశాధికారి ఉయ్యాల వెంకటేష్ నాయకులు పల్లెర్ల సురేందర్, స్తంబం కాడి శ్యామ్,నరెడ్ల శంకర్, అన్నందాసు నవీన్,హరీష్, కోటిగంటి కిరణ్ బూత్ అధ్యక్షులు కుమ్మరి అనిల్ ఒడ్డెటి ప్రభాకర్ తోట మనోజ్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రవక్త చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

**-ముస్లిం సమాజానికి మౌలాన సాధిఖ్ రజ్వి పిలుపు**

**-రాజీవ్ చౌక్‌లో సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతం**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 05 :** మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి అనుసరణీయమని, ప్రవక్త సూచించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ముంబై నుంచి వచ్చిన మౌలానా సాధిఖ్ రజ్వి, ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. నగరంలోని రాజీవ్ చౌక్ లో సున్నీ మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి అధ్యక్షతన జరిగిన ఈద్ మీలాదున్నబీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతమైంది. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భం గా రబివుల్ అవ్వల్ మాసం సందర్భం గా నిర్వహించిన ఆధ్యాత్మిక బహిరంగ సభలో మౌలానా సాధిక్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త కేవలం ముస్లింలకే ప్రవక్త కాదని యావత్తు మానవులం దరికీ కోసం పంపబడ్డటు వంటి మహోన్నతుడు అన్నారు. వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని కుల మతాల కతీతంగా, భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉన్నదని చెప్పారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యా ర్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల,మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. ఈ ఆధ్యాత్మిక సదస్సుకు దాదాపు 2000కి పైచిలుకు ముస్లింలు హాజరై విజయవంతం చేశారు. సదస్సు కు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హాఫీజ్ యూసుఫ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆధ్యాత్మిక సదస్సు వేదికను పరిశీలిం చారు ఒకటవ పట్టణ స్టేషన్ సీఐ రామ్ చంద్రరావు ఆధ్వర్యంలో భారీ బందో బస్తును ఏర్పాటు చేశారు. ఈకార్య క్రమంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్,జామియా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ షాయా సఫోద్దీన్ ఖాద్రి రియాజ్,మౌలానా ఖయ్యుం జియాయి, మౌలానా అబుల్ కలాం మిస్బాహి, అయ్యూబ్ ఖాన్,హాబీబ్ ఖాద్రి, అబ్బాస్, యూసుఫ్ బేగ్, సయ్యద్ మునీరుద్దీన్ ఖాద్రి,సలావుద్దీన్, సోహైల్ రజ్వి,ఉమర్ ఖాద్రి,యూసు ఫోద్దీన్ ఖాద్రి,బిలాలొద్దిన్ ఖాద్రి, సలీముద్దీన్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేత



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, సెప్టెంబర్ 05 :** సున్ని మర్కజి మీలాద్ కమిటీ కరీంనగర్ ఆధ్వర్యంలో గత ఆదివారం నిర్వహించిన సీరత్ ఇస్లామిక్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేశారు. గురువారం రాజీవ్ చౌక్ లో నిర్వహించిన చివరి ఆధ్యాత్మిక సదస్సులో ముంబై నుండి వచ్చిన ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితుడు మౌలానా సాదిక్ రజ్వి చేతుల మీదుగా, సున్నీ మీలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఆజం జ్యూవెల్లర్స్ యజమాని అబ్దుల్ కరీం జాహెద్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నగదు తో పాటు పది తులాల సిల్వర్ మెడల్స్ ను అందజేశారు. మొత్తంలో 26 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా అందులోంచి డ్రా పద్ధతిలో విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి 10వేల నగదు, 10తులాల వెండి మెడల్, రెండవ బహుమతి 5వేల నగదు, 10తులాల వెండి మెడల్, మూడవ బహుమతి 3వేల 10తులాల వెండి మెడల్, మిగతా 23మందికి సైతం 10తులాల వెండి మెడల్స్ ను అందజేశారు. అంతిమ ప్రవక్త అయినా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు తెలియజేయడమే లక్ష్యంగా సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థుల్లో మహమ్మద్ ప్రవక్త గొప్పతనాన్ని చిన్నప్పటి నుంచే వివరిస్తే వారి జీవితం ఆధ్యాత్మికంగా విద్యాపరంగా అహింసా పద్ధతిలో వాళ్ళ జీవితం సుఖశాంతులతో కొనసాగుతుం దని ఇహ పరలోకాలలో సాఫల్యత పొందడానికి అవకాశం ఉంటుంద న్నారు. ఇదే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవక్త జీవిత చరిత్రపై ఇస్లామిక్ టాలెంట్ టెస్ట్ నిర్వహించామని రాబోయే సంవత్సరంలో మరింత మెలకువలతో విద్యార్థుల్లో సృజనాత్మ కతను పెంపొందించడం కోసం పకడ్బందీగా పరీక్షను నిర్వహిస్తామని హాఫీజ్ యూసుఫ్ పేర్కొన్నారు.

# సమాజం నిర్మించడంలో గురువుల పాత్ర కీలకం

**-గురువులే సమాజ నిర్మాతలు**

**-మండల విద్యాధికారి కృష్ణ హరి**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 05 :** సమాజం నిర్మించడం లో గురువుల పాత్ర కీలకమని, గురువులే సమాజ నిర్మాతలని మండల విద్యాధికారి కృష్ణ హరి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరిం చుకొని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల విద్యాధికారి కృష్ణహరితో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు మ్యాన రవీందర్, కదిరే శ్రీనివాస్ గౌడ్, బాయికాడి రామచంద్రం,ఎనగందుల దేవరాజు, ఎనగందుల ఆంజనేయులు , మైనం శెట్టి మల్లికార్జున్,వేముల మల్లేశం, ప్రశాంత్,అక్బర్‌లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో గురు పూజోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రులు గురువులు దేవునితో సమానం అన్నారు. ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తుకి ప్రధానబాట వెయ్య టానికి కృషి చేస్తారు అని ఆయన అన్నారు. మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మటి నర్సయ్య మాట్లా డుతూ ఉపాధ్యయులందరికి శుభా కాంక్షలు తెలియజేశారు. విద్యార్థి జీవితంలో ఎలా బ్రతకాలి,విద్య అభ్య సించడం వలన విద్యార్థి జీవితాన్ని ఏ విధంగా తీర్చిదిద్దుకోగలుగుతారో తెలియచేయటానికి గురువులు ఎంతగానో కృషిచేస్తారు అని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షెక్ గౌస్, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిదర్ రెడ్డి,బండారి బాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు శెట్టిపల్లి బాలయ్య,మేండే శ్రీనివాస్ యాదవ్,గంట లక్ష్మి బుచ్చాగౌడ్,ఎడ్ల రాజ్‌కుమార్, పుల్లయ్య గారి తిరుపతి గౌడు పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్,కిష్టారెడ్డి,పద్మా రెడ్డి,నవాబ్, రాజేష్,చెందు,రాములు,శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తపై పోలీసులకు ఫిర్యాదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 05 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు చేసి వ్యక్తిగత దూషణలకు పాల్పడినాడాని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్ని బాబు గురువారం ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో గోదాం వద్ద యూరియా కోసం వచ్చిన రైతుల సమక్షంలోనే అందరూ చూస్తుండగానే ఎల్లారెడ్డిపేట బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తన కాలికి తొడిగిన చెప్పును ఎత్తి చూపుతూ వ్యక్తి గత దూషణలకు దిగాడని దీనితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేవిదంగా వ్యవహారించిన అతడిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన సీఎంను దూషించిన ఆడియో వీడియో రికార్డులను ఫోటోలను పోలీసులకు ఆయన అందజేశారు. ఆయన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డిపేట పోలీసులు లక్ష్మణ్ యాదవ్ పై కేసు నమోదు చేశారు.

# ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 5 :** మంథని పట్టణంలోని వీధిలోని హనుమాన్ దేవాలయంలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉపాధ్యాయులను రిటైర్డ్ ఇంజనీర్, సామాజిక కార్యకర్త దహగం లింగన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తున్న చిలప్పగారి సునీల్, రామడుగు శ్యామల, దహగం లక్ష్మి, పనకంటి శ్రీకాంత్ నన్ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పడకంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని, దేశ ప్రగతిలో విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు దిశా మార్గదర్శకత్వం ప్రబోధిస్తారన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం మన సంప్రదాయమని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు అవధాని మోహన్ శర్మ, సీనియర్ న్యాయవాది లోకే రాధా కిషన్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు భూషణ్ కాచే, లోకే మనోహర్, లోకి రమాకాంత్, దహగం శ్రీపాద్, చిలప్పగారి గణేష్, కొంతం మోహన్, పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , సెప్టెంబర్ 05 :** ఫ్రీడమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన వేడుకలను శుక్రవారం నాడు మండప నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి శోభాయాత్రను పట్టణ పురవీధుల గుండా నిర్వహించి నిమజ్జనం చేశారు. ఫ్రీడమ్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**-బిజెపి మండల రేపాక రామచంద్రారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 05 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి ప్రజలకు. రైతులకు మహిళలకు యువతకు మరియు దేశంలోని అనేక వర్గాల ప్రజలకు తక్కువ ధరకు నిత్యవసర సరుకులు అందించాలని ఉద్దేశంతో జివస్టిని తగ్గించి భారత దేశ చరిత్రలో అతిపెద్ద పన్ను సంస్కరణలు తెచ్చిన గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారికి ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ గారికి భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున మనస్ఫూర్తిగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి. ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్ నంది నరేష్ పట్టణ అధ్యక్షులు గంట బాలకృష్ణ జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి . జిల్లా అధికార ప్రతినిధి బంధారపు లక్ష్మారెడ్డి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ మండల కార్యదర్శి చింతల లహరి జూనకంటి తేజశ్రీ చీకట్లో ప్రమీల మాలోత్ కిరణ్ నాయక్ సింగర్ వేణి కృష్ణ కమ్మరి ఆంజనేయులు వంగల రాజు ప్రదీప్ రెడ్డి మరవెని రంజిత్ కుమార్ బాల్రెడ్డి గాల్ రెడ్డి పారుపల్లి సంజీవరెడ్డి చరణ్ గొల్లపల్లి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ముసుగులో దాడులు చేస్తే సహించేది లేదు

**-కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 05 :** రైతుల ముసుగులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాడులు చేస్తే సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతానని మీడియాలో మాట్లాడడం సహించరాని విషయం అన్నారు దీనిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మన్ ను రైతుగా చూపెట్టి రైతు పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసు పెట్టారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు తన ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రిని దూషించి ఆ వీడియోను బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్ని గ్రూపులలో షేర్ చేయడం జరిగింద న్నారు అంతేకాకుండా ఆయనపై కేసు పెట్టకముందే ఆయనను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించడం మాజీ మంత్రి కేటీఆర్ తో వీడియో కాల్ మాట్లాడించడం జరిగిందన్నారు లక్ష్మణ్ పైన కేసు నమోదు అయితే దానిని రైతులపై కేసు పెట్టినట్టుగా చిత్రీకరించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు గతంలో బొప్పాపూర్ యూరియా సెంటర్ దగ్గర ల్యాగల సతీష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ భర్త ఇల్లందుల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ పై దాడికి ప్రయత్నించడం జరిగిందన్నారు ఇక నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు విధానాలు అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని కఠినంగా చట్టపరంగా శిక్షించడం జరుగుతుంద న్నారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు. నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, బండారి బాల్రెడ్డి గంట బుచ్చా గౌడు కొంగరి కృష్ణారెడ్డి. మెండు శ్రీనివాస్ శెట్టుపెల్లి బాలయ్య ఎడ్ల రాజకుమార్, గుర్రం రాములు, శ్రీనివాస్ గౌడ్ మహేందర్ చల్ల పద్మా రెడ్డి నవాబ్ బిపేట రాజు ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల శ్రేయస్సుకే జిఎస్టి తగ్గింపు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, సెప్టెంబర్ 5 :** కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల శ్రేయస్సుకే జీఎస్బి తగ్గించిందని జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు అన్నారు. మెట్పల్లి పట్టణ శాఖ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి శుక్రవారం నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాచ కొండ యాదగిరి బాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత సర్కారు పేద, మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం జివస్టిని తగ్గించిందన్నారు. ఈ తగ్గింపు వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరగనుందని,ప్రతీ కుటుంబం లో రోజు వాడే నిత్యవసర వస్తువులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు నోట్ బుక్స్ నుంచి మొదలుకొని వ్యవసాయ దారులకు ఆటోమొబైల్ రంగానికి ఇలా అన్నింటిలో ముఖ్యంగా ఇన్సూరెన్స్ రంగం పైన జివస్టిని తగ్గిస్తూ, ఆరోగ్యం విషయంలో ప్రజలకవ సరమయ్యే 33 రకాల మందులపైన జీకో జివస్టిని విధిస్తూ కేంద్ర సర్కార్ మోడీ తీసుకున్న సంచలన నిర్ణయంతో ప్రజలంతా ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకుంటున్నారని, భవిష్యత్తులో ప్రజల మేలును కోరుకుంటున్న భారతీయ జనతా పార్టీకే తోడ్పాటు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్, రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివం, బిజెపి సీనియర్ నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, కొల్లెపు శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికెల నవీన్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేట విజయ్, కుడుకల రఘు, పన్నాల రాఘవరెడ్డి, డాక్టర్ వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు మద్దెల లావణ్య, తొగిటి రమేష్, బెట్టి రూపేష్, పట్టణ బొడ్ల ఆనంద్, కాదాసు శ్రీనివాస్, అరిగెల రాకేష్, తప్పెట రజిని, కొయ్యల లక్ష్మణ్, మొగిలి పాక రాజయ్య, కోశాధికారి తల్లోజి భాస్కర్, పాంపర్తి ఆనంద్, కోయల్ కార్ లింగేశ్వర, నాయకులు మోర్తాడ్ దేవరాజం, అంబల జగన్, కుమార్, ఎద్దులాపురం భోగదత్తు, ఉమేష్, ప్రదీప్, సుతారి భూమ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గోపవేని రమేష్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కలిగోట శ్రీకాంత్, భీమ్నాథ్ విజయ్, నూనె క్రాంతి, కిరణ్, మాదాస్తు సాయిప్రసాద్, గణేష్, సాయి సురేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన గణేష్ నిమజ్జనం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 5 :** కమాన్ పూర్ మండలంలోనీ గుండారం రిజర్వాయర్లోగణేష్ నిమజ్జన కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ టీఆర్ఎస్ మండల కన్వీనర్ తాడికొండ శంకర్ లు గణేశుని వద్ద టెంకాయ సమర్పించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా ఆర్జీ 3 జిఎం సుధాకర్ రావు, ఓసిపి వన్ పిఒ రాజశేఖర్, ఓసిపి వన్ ఈఈ సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ క్రేన్ సమకూర్చారు. మధ్యాహ్నం 2:00 నుండి నిమజ్జన కార్యక్రమం ప్రారంభమైంది. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు గణేష్ నిమజ్జనాన్ని చేశారు. ఈ కార్యక్రమం లో డిపిఓ వీర బుచ్చయ్య, ఎస్సై కొట్టే ప్రసాద్, ఎంపీడీవో గంగాల లలిత, ఆర్ఐ స్రవంతి, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, బొల్లెపల్లి శంకర్ గౌడ్, తోప కొట్టే భూమయ్య, గుర్రం లక్ష్మీ మల్లు, రఫిక్ మల్యాల మహేష్, లల్లు, నల్లెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేవూరి రెడ్డి మాలీష్ పటేండ్ల సంఘం అధ్యక్షులుగా మల్లారపు రాజేందర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 05 :** ఒక్క ఓటు తేడాతో సంఘం అధ్యక్షులుగా గెలుపొందారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నేవూరి రెడ్డి (మాలీష్ పటేండ్లు) సంక్షేమ సంఘానికి శుక్రవారం సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. ప్రత్యర్థి నవజీవన్ రెడ్డి పై ఒక్క ఓటు మల్లారపు రాజేందర్ రెడ్డి సాదించి గెలుపొందాడు. ఉపాధ్యక్షులుగా నవజీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నేవూరి గోపాల్ రెడ్డి ,కార్యదర్శిగా నేవూరి వెంకటనరసింహారెడ్డి, కోశాధికారిగా నేవూరి మహేందర్ రెడ్డి , సలహాదారులుగా ముత్యాల ప్రభాకర్ రెడ్డి ,నేవూరి సురేందర్ రెడ్డి సభ్యులుగా ముద్దం బాల్ రెడ్డి ,నేవూరి జితేందర్ రెడ్డి ,దుబ్బ ఎల్లారెడ్డి, నేవూరి బాల్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలు




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 05 :** పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి కేక్ కట్ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించిన కోదండరాం, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో టిజెయాస్ నాయకులు చింతకుంట శంకర్, పసునూరి శ్రీనివాస్, కంతి రమేష్, వన్నెల శశి, మ్యాన సతీష్, దగ్గుల రాజేశ్వర్, బర్ల బద్రి, పిప్పెర రాజేష్, తిప్పరపు లక్ష్మణ్, మార్గం సాయి తదితరులు ఉన్నారు

# జీఎస్టీ పై మోడీ నిర్ణయంతో..ప్రజలకు భారీ ఊరట

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**
**-జీఎస్టీ పన్నుల భారం తగ్గింపుపై బిజెపి శ్రేణుల సంబరాలు**
**-ప్రధాని మోదీకి చిత్రపటానికి పాలాభిషేకం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 5 :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసు కోవడం హర్షనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జివిస్టి సవరింపుపై బిజెపి శ్రేణులు శుక్ర వారం సంబరాలు చేపట్టారు. హుజురా బాద్లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఈ కార్యక్రమానికి హాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోం దన్నారు.తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలకు నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. మోదీ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఊరట కలిగిస్తున్నాయన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్.. ఇలా అనేక నిత్యవసర వస్తువులన్నింటినీ 18 శాతంనుంచి కేవలం 5శాతంకి తగ్గించడం శుభపరి ణామం అన్నారు.సెప్టెంబర్ 22 నుంచి నూతన జీఎస్టీ అమల్లోకి రానుంద న్నారు.పండగలు రాబోతున్నాయని బట్టలు, వాహనాలు,ఎలక్ట్రానిక్స్ ఇవన్నీ ఇక మరింత చౌకగా లభించనున్నాయని తెలిపారు. ఆరోగ్య రంగంలో పేదలకు పెద్ద ఊరట కలిగించేలా జీఎస్టీ లో నిర్ణయాలు తీసుకున్నారని, మందులు, పాలసీలు చాలా చౌక ధరలకే లభించనున్నాయన్నారు.హెల్త్,లైఫ్ ఇన్స్యూరెన్స్ పై జీఎస్టీ 18 శాతం నుంచి నిల్ కి తీసుకువచ్చారని, వ్యవసాయ యంత్రాలు, కోత, విత్తనాల పరికరాలపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతంకు తగ్గిందన్నారు.మ్యాప్స్, పుస్తకాలు,నోట్‌బుక్స్,పెన్సిల్స్, ఎరైజర్స్.. తదితర విద్యార్థులు ఉపయోగించే వస్తువులపై జీఎస్టీ మినహాయింపు లభించిందని తెలిపారు.పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లపై, త్రిచక్ర వాహనాలు , బైకులు, రవాణా వాహనాలపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతంకు తగ్గించారన్నారు.ఎలక్ట్రానిక్స్ వస్తువులు పరికరాలుమరింత చౌకగా లభించనున్నాయన్నారు.తెలంగాణ తోపాటు ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై పన్నులు విపరీతంగా వేస్తున్నారని,విద్యుత్, ఇంధన,మద్యం ధరలు పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీలు,బస్సు చార్జీలు పెంచిసామాన్య మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడేలా చేశారని ఆరోపించారు.తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని,పెట్టుబడులు రావడం లేదనీ,పరిశ్రమలు కుదేలవు తున్నాయనీ,రైతులు-ఉద్యోగులు నిరాశ చెందుతున్నారనీ ఘాటుగా విమర్శిం చారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టిరాజు, పట్టణ నాయకులు నల్ల సుమన్,కొల్లిపాక శ్రీనివాస్,ఎండి అజార్,సబ్బని రమేష్ , యాంసాని శశిధర్, బోరగాలసారయ్య, నరాల రాజశేఖర్,పడారి కొమరయ్య, మండల నాయకులు కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి, మర్రి రవీందర్, చీదురాల శ్రీనివాస్, లక్ష్మి దేవరాజ్, పృథ్వీ కరుణాకర్, ఒడ్నాల చంద్రిక, మోతే తిరుపతి పోతులసంజీవ్ , నాంపల్లి సుమన్, కొడిమ్యాల పవన్, గుర్రం సంతోష్, కొలిపాక వెంకటేష్, రాపాక రాజు, యాట రాజేష్, గుడిపాటి కొండల్ రెడ్డి, ఆవుల సదయ్య, భాస్కర్ యాదవ్, సొల్లుసాల్మోహన్, తాళ్లపల్లి దేవేంద్ర, గరిగే శివకృష్ణ, డోరిఐలయ్య, క్యాస వెంకటేష్, నీలం రవీందర్, గంధం అనిల్, తూర్పాటి రాజశేఖర్, తూర్పాటి సురేష్, తూర్పాటి రాజ్ కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు

**-పెద్దపల్లి ఎంఎల్ఏ చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 5 :** పెద్దపల్లిలో స్థిర నివాసం ఉంటున్న 200 మంది ఉపాధ్యాయుల తో కూడిన పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అమర్ నగర్ చౌరస్తాలో భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు.పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్దపల్లి ఎంఎల్ఏ చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైన వృత్తి అని దేశ భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ఉత్తమ సమాజ నిర్మాణం కొరకు ప్రతీ ఉపాద్యాయుడు శక్తి వంచన లేకుండా కృషి చేయాలనీ అన్నారు.పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులు అందరు కలిసి పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ నిర్మాణంతో పాటు ఉపాధ్యా యులకు ఉపాయుక్తమైన మరియు సమాజ ఉపయుక్తమైన అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందిం చదగ్గ విషయమని అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అన్ని రకాల ప్రమోషన్లు ఇవ్వడం తో పాటు పాఠశాలల అభివృద్ధి కి అనేక నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఉపాధ్యాయ వృత్తి నుండి దేశంలో అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టిన గొప్ప వ్యక్తి అని, దేశంలో అనేక విద్యారంగ సంస్కరణలు తీసుకువచ్చి దేశ విద్యారంగంలో ఎన లేని కృషి చేసిన వ్యక్తి అని అలాంటి మహానుభావుని పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కోవడం సంతోషకరమని అన్నారు. పెద్దపల్లి లో నివాసం ఉంటున్న 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఈరోజు సన్మానించామని అన్నారు. ఈ సమావేశంలో డిసిఇబి సెక్రటరీ వాలుక హనుమంతు, పెద్దపల్లి ఎం ఈ ఓ సురేందర్ కుమార్, గవర్నమెంట్ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమీషనర్ రాంరెడ్డి, సీనియర్ హెడ్ మాస్టర్ చాట్ల ఆగయ్య మాట్లాడారు.ఈ సమావేశంలో పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ వేగోళం సత్యనారాయణ, ట్రెజరర్ కర్రే ప్రవీణ్, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, రామస్వామి, కార్యవర్గ సభ్యులు కిషన్ రెడ్డి, సంపత్ రెడ్డి, కనకయ్య, ఫణిందర్, 120 మంది ఉపాద్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గణపతి లడ్డూ దక్కించుకున్న బొమ్మకంటి దంపతులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 05 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డు వేలంపాట చివరి రోజైన శుక్రవారం నిర్వహిం చారు.ఈ వేలంపాటలో మొదటి లడ్డును బొమ్మ కంటి వెంకన్న భూలక్ష్మి గుప్తా దంపతులు రూ.8216 రూపాయలకు దక్కించుకున్నారు.గణపతి నిమజ్జనం సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు గుండయ్య శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు నిమజ్జనం కార్యక్రమంలో వైశ్య సంఘం సభ్యులు, మహిళా సభ్యులు ఇతరులు పాల్గొన్నారు. నిమజ్జన ఊరేగింపులో మహిళలు ఆడిన కోలాటలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## వినాయక మండపాల్లో మంత్రి పూజలు



**ధర్మపురి, సెప్టెంబర్ 5 (ఆంధ్రప్రభ):** ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో యువకులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనారిటీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు మంత్రి ని షాలువా కప్పి సత్కరించారు. మంత్రి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్, మండల ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్, రందేని మోగిలి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్,తదితరులున్నారు.

## చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 5 :** మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ప్రభుత్వం అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించగా, శుక్రవారం మాత్రం జగిత్యాల పట్టణంలోని చైతన్య కార్పోరేట్ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహించడం ఏమిటని ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు రేవంత్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడుపుడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం సరికాదని, మండల విద్యాశాఖ అధికారి చంద్రరళను విద్యాశాఖ బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిరాలిగా శోభారాణి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,సెప్టెంబర్ 05 :** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నుండి కోజన్ కొత్తూరు మండల ప్రజా పరిషత్ స్కూల్లో స్కూల్ అసిస్టెంట్ ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా.. ఎఫ్ ఎ సి విధులు నిర్వహిస్తున్న సిహెచ్.శోభారాణి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నికైన సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు శోభారాణి కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన ఎమ్మెల్సీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 5 :** జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కాలు ఇటీవలే ఫ్రాక్చర్ కాగా శుక్రవారం ఆయనను ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులున్నారు.

# ఏకదంతాయ వక్రతుండాయ గౌరీ తనయాయ ధీమహి

**-బై బై గణేశా..**
**-హుజురాబాద్లో ప్రశాంతంగా గణపతి నిమజ్జనోత్సవం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 5 :** హుజురాబాద్ పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గణేశ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా భక్తుల కోలాహల మధ్య జరిగింది. అడుగడుగునా పోలీసు అధికారుల బందోబస్తు మధ్య శుక్రవారం సాయంత్రం నుండి వినాయక ప్రతిమలను మండపాల నుంచి ఊరేగింపు జరిపారు. పెద్ద వాహనాలు ప్రత్యేకంగా అలంకరించి వినాయక ప్రతిమలను ఎక్కించారు. కొన్నిచోట్ల క్రేన్ల సహాయంతో వినాయక ప్రతిమలను వాహనాల్లో పెట్టారు. భక్తుల దప్పుచప్పుల్లో, కోలాటాలు, భజనలు, నృత్యాలు, డీజే చప్పుళ్ళతో ఊరేగింపు నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా ఊరేగింపు సాగింది. ముఖ్యంగా ఇందిరా మార్గం, వరంగల్ రోడ్డు, అంబేద్కర్ కూడలి మీదుగా అనేక వినాయక ప్రతిమలు వెళ్లాయి. మహిళలు భక్తులు మంగళహారతులతో గణపతులకు స్వాగతం పలికారు. భక్తులకు కనువిందు జరిగే విధంగా వినాయక ప్రతిమల ర్యాలీ సాగింది. ప్రతి వీధి నుంచి భక్తులు వినాయక నిమజ్జనోత్సవానికి బయటకు వచ్చారు. అంబేద్కర్ కూడలి వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చి వినాయకులకు స్వాగతం పలికారు. అనేక రకాల భంగిమలతో.. రంగురంగులతో ఉన్న వినాయకులు భక్తులను కట్టిపడేసాయి. మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున నిమజ్జనోత్సవానికి తరలివచ్చారు. హుజురాబాద్ మునిసిపల్ చైర్మన్ కే సమ్మయ్య, సూపర్వైజర్ ప్రతాప రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ రోడ్డులోని కాకతీయ ప్రధాన కాలువ వద్ద వినాయక నిమజ్జనం కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ప్రత్యేక సిబ్బంది నియమించారు. ఒక్కో వినాయకుడిని క్రేన్ల సహాయంతో కాలువలో నిమజ్జనం చేశారు. నిమజ్జనోత్సవం సందర్భంగా దిగువ మానేరు నుండి కాకతీయకు నీటిని వదిలారు. గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆయా మండపాల నిర్వహకులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. సిఐ కరుణాకర్, ఎస్ ఐ యూనిస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యుత్ అధికారులు నిరంతరం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నిమజ్జనోత్సవం చూసేందుకు కాకతీయ కాల్వ వద్దకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. తొమ్మిది రోజులపాటు జరిగిన నవరాత్రి ఉత్సవాల అనంతరం భక్తుల కోలాహలం మధ్య నిమజ్జోత్సవం ప్రశాంతంగా జరిగింది.

# వెంకన్న తిరు (జన్మ) నక్షత్ర పూజలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రంలో శ్రీవేంకటేశ్వర జన్మ (తిరు) నక్షత్ర పూజాదికాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పాలసముద్రంలో జన్మించిన లక్ష్మీదేవి ప్రీతిపాత్రుడై క్షీరాబ్ధిపై శయనించిన వైకుంఠ వాసునికి లక్ష్మీదేవి జన్మస్థానమైన క్షీరమంటే అత్యంత ఇష్టము. అందుకే మహా విష్ణువు క్షీరాభిషేకానికి సంతుష్టుడై,సకల కోర్కెలు నెరవేరుస్తాడని ప్రతీతి.కృతయుగంలో శ్రీనృసింహునిగా, త్రేతా యుగంలో శ్రీరామునిగా, ద్వాపర యుగంలో శ్రీకృష్ణునిగా, కలి యుగంలో శ్రీవేంకట నాయకునిగా అవతరించాడు శ్రీమహా విష్ణువు. లక్ష్మీదేవి నివాస స్థానమైన వక్షము గల శ్రీవేంకటేశ్వరునికి, తిరు నక్షత్ర క్షీరాభిషేకం సర్వశ్రేష్ఠం మరియు స్వామి వారికి ప్రీతి పాత్రము. తనకిష్టమైన దానిని సమర్పించే వారికి ఇష్టమైనవి ఇచ్చే వరదుడు అయిన శ్రీవేంకటేశ్వరుని జన్మ నక్షత్ర సందర్భంగా నిర్వహించే క్షీరాభిషేకం విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నది. గ్రహదోష,గృహదోష, సర్వబాధ నివారణకు,సర్వాభీష్టసిద్ధికి, ఆయురారోగ్య,ఐశ్వర్య, వ్యాపారాభివృద్ధికై ధర్మపురి క్షేత్రంలోని దేవస్థానంలో గల ప్రధానాలయమైన శ్రీవేం కటేశ్వర స్వామి దేవాలయంలో కలియుగ దైవానికి భాద్రపద శుక్ల పక్ష మందు శ్రవణా నక్షత్రం సందర్భంగా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానంఎసి,ఇఓ సంకటాల శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మకర్తలు,సూప రింటెండెంట్ కిరణ్ మార్గదర్శకత్వంలో,ఆస్థాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య,మోహనాచార్య, విజయ్ మహా క్షీరాభిషేకం, కుంకుమార్చన,మూలమంత్ర జపము, సహస్ర నామార్చనతో పాటు,వ్యాపారాభివృద్ధికై ప్రత్యేకించి శ్రీలక్ష్మీ జపము, హోమం నిర్వహించారు. అభిషేకం టికెట్లు తీసుకున్న భక్తులకు పూజలు జరిపి వారికి స్వామి వారి ఫోటో,ప్రసాదం అందజేసే చర్యలు గైకొన్నారు. కార్యక్రమంలో పాల్గొనజాలని భక్తులకు,



గోత్ర నామాలతో పూజలు నిర్వహించి, ప్రసాదం పంపే ఏర్పాట్లు గావించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# దివ్యత్వానికి ప్రతిరూపం శ్రీకృష్ణ తత్వం

**-పౌరాణికులు పురాణం మహేశ్వర శర్మ**

**రామ కిష్టయ్య సంగన భట్ల**

దివ్యత్వానికి ప్రతిరూపం శ్రీకృష్ణ అవతార తత్వమని సంస్కృతాంధ్ర పండితులు, సుప్రసిద్ధ పౌరాణికులు, శృంగేరీ పీఠం ఆస్థాన పౌరాణికులు పురాణం మహేశ్వర శర్మ ఉద్ఘాటించారు.క్షేత్రంలో అనురణీయ సాంప్రదాయాచరణలో భాగంగా, భాద్రపద మాస సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం సౌజన్యంతో, రామలింగేశ్వరాలయంలో శ్రీ శారదా మహిళా మండలి సహకారంతో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ కార్యక్రమ క్రమంలో శుక్ర వారం వారం మహేశ్వర శర్మ తమ ప్రవచనంలో, శ్రీకృష్ణ భగవానుడు ద్వాపర కలియుగ సంధికాలంలో శుక్ల సంవత్సరంలో శ్రావణ మాసంలో



బహుళ పక్షంలో రోహిణీ నక్షత్రంతో కూడిన అష్టమినాడు రెండు యామముల రాత్రి సమయాన కారాగారంలో మేనమామ గండాన జన్మించాడని వివరించారు. తల్లులకు ప్రియమై, మాతృ హృదయాలలో మమతను పొంపొందించేవిగా,కృష్ణుని బాల్య చేష్టలు జ్ఞప్తికి తెస్తాయన్నారు. పాపపుణ్యాల వాసనేలేని బ్రహ్మ స్వరూపపు బాలలలో ద్యోతక మయ్యే దివ్యత్వాన్ని తేట పరిచేది కృష్ణావతార బాల్యమని, యోగీశ్వరుడు, రాజకీయ దురంధరుడు, పరమాత్ముడు, గీతా



ప్రవక్తయైన కృష్ణుడు నిర్యాణం చెందిన దినమే కలి యుగ ప్రారంభ దినంగా పేర్కొంటున్నారని వివరించారు. సర్వాంతర్యామియైన లీలామానస విగ్రహుడైన శ్రీకృష్ణుడు చైతన్య రూపానికి ప్రతిరూపమని, తాను చైతన్య రూపంగా గోచరించి, సర్వ జనులకు భాగవత శ్రవణాదుల ద్వారా ఐహిక,పారమార్థిక సుఖాలను ఉద్ఘాటించారు.శ్రీకృష్ణుని స్మరణ మాత్రం చేతనే ముక్తి లభించ గలదన్నారు.భాగంవత పురాణం మహాజ్ఞానియైన వేదవ్యాసుని ద్వారా విరచించబడి, మహా వైరాగ్య శాలియైన శ్రీశుక యోగీంద్రుని ముఖారవిందం నుండి స్రవించి,మహాభక్తుడైన పరీక్షిన్మహరాజు హృదయమును స్పృశించినదని వివరించారు. కృష్ణావతారాన్ని, తదంతర్భాగ విషయాలను, కృష్ణావతార మహిమను బాల్య క్రీడలను, రాక్షస సంహారాలు,కంసవధ, కుచేలోపాఖ్యానం,రుక్మిణీ కళ్యాణం లను సవివరంగా, తాత్విక నేపథ్యాన్ని సోదాహరణంగా, మృదుమధురంగా పండిత పామరులకు అర్థమయ్యే రీతిలో వ్యాఖ్యానం గావించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హిందూ.. ముస్లిం భాయి..భాయి

# గంగా తెహజీబ్‌కు కేరాఫ్ కరీంనగర్



**-గణేష్ నిమజ్జనం రోజు మినరల్ వాటర్, లస్సీ, బాదం మిల్క్, కూల్ డ్రింక్స్, రోజ్ వాటర్‌ను స్వంత ఖర్చులతో హిందూ సోదరులకు అందిస్తున్న ఎంఐఎం నేత గులాం అహ్మద్ హుస్సేన్**
**-స్టాల్స్‌ను ప్రారంభించిన జిల్లా పోలీసు కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్, సెప్టెంబర్ 05 :** మానవత్వమే అభిమతంగా, దేశంలో ఎక్కడా లేనివిధంగా..మతసామరస్యానికి ప్రతీకగా, గంగా జమున తెహజీబ్ కు కేరాఫ్ కరీంనగర్ నగర వేదికగా, హిందూ-ముస్లిం భాయి భాయి అనే నినాదంతో జమ్.. జమ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 2005 నుండి ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు..తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తన స్వంత ఖర్చుతో హిందూ ముస్లిం సోదర భావాన్ని పెంపొందించేందుకు, మానవత్వపు పునాదిగా అద్భుతమైన సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని జిల్లా పోలీసు కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.. శుక్రవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా, నగరంలోని రాజీవ్ చౌక్ లో బాదం మిల్క్, మినరల్ వాటర్, లస్సీ, గులాబ్ వాటర్ స్టాల్ ను సీపీ గౌష్ ఆలం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత పెద్ద స్టాల్ ను రాజీవ్ చౌక్ లో ఏర్పాటు చేసి సుమారు 30వేల ఉచిత మినరల్ వాటర్ బాటిల్స్, గులాబ్ వాటర్, లస్సీ.. బట్టర్ మిల్క్, బాదాం మిల్క్‌ను పంపిణీ చేస్తూ..దేశంలోనే గులాం అహ్మద్ ఆదర్శ ప్రాయుడన్నారు. దేశంలోనే భిన్నంగా..మత సామరస్యానికి ప్రతీకగా, గంగా జమున తెహజీబ్ కు కేరాఫ్ గా కరీంనగర్లో హిందూ-ముస్లిం అనే భేదభావం లేకుండా ఒక మంచి సాంప్రదాయాన్ని కొనసాగించే పద్ధతిలో భాగంగా గణేష్ నిమజ్జానికి వెళ్లే నగర హిందూ సోదరీ, సోదరుల కోసం ప్రత్యేకంగా స్టాల్ ను ఏర్పాటు చేసి ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా త్రాగునీరు, శీతల పానీయాలు పంపిణీ చేయడం ఎంతో మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. నిమజ్జనానికి వెళుతున్న అశేష జనానికి సరిపడా ఈసౌకర్యాన్ని జమ్ జమ్ వెలేర్ సొసైటీ ద్వారా స్టాల్ ఏర్పాటు చేసి సేవలందించడం మతసామరస్యానికి మారుపేరుగా నిలిచిందని కొనియాడారు. ప్రారంభోత్సవానికి వచ్చిన సిపి గౌస్ ఆలం కు అహ్మద్ హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏసీపీలు వెంకటస్వామి,విజయ్ కుమార్, వాసాల సతీష్, ఎస్బి శ్రీనివాస్, సిఐలు రాంచంద్రరావు, జాన్ రెడ్డి, సృజన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎస్బి ఎస్సై శ్రీనివాస్, ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, ఆతిన, ఆరిఫ్ అహ్మద్, సాజిద్, అబ్దుల్లా ఖాన్, ఉమ్మేజర్, షాకిర్ నష్వా, ఇస్మాయిల్, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మంటపాలలో కుంకుమ పూజలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 05 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని గల్లి గణేష్ మంటపంలో నాలుగో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం కన్నుల పండుగ గా కుంకుమ పూజలు అన్నదాన కార్యక్రమాన్ని పూజార్లు రవి పంతులు సిద్దయ్య పంతులు పత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమ పూజా కార్యక్రమాల్లో మహిళలు మంగళహారతులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తజనులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాకులు నిర్వహించారు.